ప్రజాశక్తి
బుధవారం 27 మార్చి 2024 8 పేజీలు


గుంటూరు


పల్నాడు

ఆర్థిక కష్టాలు..కుటుంబ సమస్యలు..

తెనాలిలో వరుస ఘటనలు - తీవ్ర చర్చనీయాంశంగా ఆత్మహత్యలు

ప్రజాశక్తి-తెనాలి

ఆర్థిక ఇబ్బందులు.. ఆస్తి తగాదాలు..కుటుంబ సమస్యలు...వ్యక్తిగత కారణాలు...ఇలా సమస్య ఏదైనా మనిషిని ఆత్మహత్యాయత్నానికి ప్రేరేపిస్తుంది. సమస్యల సుడిలో చిక్కుకుంటున్న మనిషి మానసికంగా కుంగి పోతున్నాడా? అసలు ఆర్థిక ఇబ్బందులకు కారణమేంటి? మనిషి బలవన్మరణమే సమస్యకు పరిష్కారమా? సాటి మనిషిని ఆందోళనకు గురిచేస్తున్న బలవన్మరణాలు ఇటీవలి కాలంలో పెరిగిపోతున్నాయి. తెనాలిలో చోటు చేసుకుంటున్న వరుస ఘటనలే ఇందుకు ఉదాహరణగా చెప్పొచ్చు.

ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యల కారణంగా ఈనెల 13న పట్టణంలోని నాజరుపేటకు చెందిన చిరు వ్యాపారి కుటుంబం ఆత్మహత్యాయత్నం చేసింది. రైల్వే స్టేషన్ ప్రాంతంలో టీస్టాల్ నిర్వహించే విష్ణుమొలకల శివశంకరరావు, భార్య నాగమణి, కుమార్తె హారిక పురుగు మందు సేవించి ఆత్మహత్యా యత్నం చేశారు.


ఆసుపత్రిలో నాగమణి చంద్రశేఖర్ మృతదేహాలు (ఫైల్), మృతురాలు గీతాంజలి (ఫైల్‌ఫొటో)

నాగమణి(50) మృతి చెందగా, శివశంకరరావు, హారిక ప్రమాదం నుంచి బయట పడ్డారు. ఈ ఘటనను పరిశీలిస్తే శివశంకరరావు పాల వ్యాపారం చేసేవాడు. ఆ వ్యాపారం లాభించకపోగా, అప్పుల్లోకి నెట్టడంతో రైల్వే స్టేషన్ కూడలిలో టీస్టాల్ నిర్వహిస్తున్నాడు. దీనికి తోడు కుమార్తె కాపురంలోనూ ఇబ్బందులు చోటు చేసుకోవటంతో భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఇదిలా ఉంటే దుగ్గిరాల మండలం ఈమని గ్రామానికి చెందిన పి.చంద్రశేఖర్, నాగలక్ష్మి దంపతులు కూడా ఆర్థిక ఇబ్బందులు, ఆస్తి వివాదాల నేపథ్యంలో సోమవారం రాత్రి పురుగు మందు సేవించి కొల్లిపర మండలం తూములూరులో అత్తగారింట ఆత్మహత్యాయత్నం చేశారు. పురుగు మందు సేవించిన వారిని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించటంతో చంద్రశేఖర్ మృతి చెందగా, నాగలక్ష్మి ఆసుపత్రిలోనే చికిత్స పొందుతుంది. ఈ ఘటనలో కూడా ఆర్థిక ఇబ్బందులు, ఆస్తి గొడవలు, కుమార్తె కుటుంబం చిన్నాభిన్నం కావటమే కారణం. ఈ

2లో



మహిళా కూలీలను చిదిమేసిన ప్రమాదం

ఒకరు మృతి - 9 మందికి గాయాలు

ప్రజాశక్తి, పెదనందిపాడు, పెదనందిపాడు రూరల్

రోడ్డు ప్రమాదంలో ఒక మహిళా వ్యవసాయ కూలి మృతి చెందగా 9 మంది తీవ్ర గాయాలపాలైన ఘటన మండలంలోని పాలపర్రు వద్ద మంగళవారం చోటుచేసుకుంది. పెదనందిపాడు - చిలకలూరిపేట ప్రధాన రహదారి పాలపర్రు వద్ద ఉన్న ఎన్ఎన్‌బి కోల్డ్ స్టోరేజ్ సమీపాన వ్యవసాయ కూలీలతో వస్తున్న ఆటో.. శనగల లోడుతో కోల్డ్ స్టోరేజ్ వైపు వెళ్తున్న ట్రాక్టర్ సైడ్‌కు తగలడంతో ఆటో బోల్తా పడింది. ప్రమాద సమయంలో ఆటోలో డ్రైవర్ సహా 16 మంది వ్యవసాయ కూలీలు ఉన్నారు. వీరందరూ కాకుమాను మండలం అప్పాపురానికి చెందిన బీసీ, ఎస్సీ, మైనారిటీ మహిళలు. మంగళవారం తెల్లవారుజామునే పాలపర్రులో శనగ పీకే పని కోసం ఆటోలో వచ్చి, పని అయిపోయిన తర్వాత తిరుగు ప్రయాణంలో సుమారు 8.30 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మల్లెల వెంకాయమ్మ (57) తీవ్ర గాయాలతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పీకా శరణ్య కాలు తెగిపోయింది. తెగిపడిన కాలు దూరంగా రోడ్డు పక్కన పడి ఉండటం అందరినీ తీవ్రంగా కలిసి వేసింది. పీకా రాధా, కటికల షైనీ, మూకిరి వనజాక్షి, షేక్ అమీనా, మల్లెల కృష్ణవే ణికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను

2లో




మాట్లాడుతున్న ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎ చిష్టి, మాజీ ఎంపి పి.మధు




జిజిహెచ్‌లో క్షతగాత్రులను పరామర్శిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు తదితరులు

కుట్రలను హిందు, ముస్లిములు ఐక్యంగా తిప్పికొట్టాలి

ఇఫ్తార్ విందులో రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు పిలుపు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

హిందువులు, ముస్లిములు ఐక్యంగా ఉండాలని, విచ్ఛిన్న శక్తుల కుయుక్తులను తిప్పికొట్టాలని రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు పిలుపునిచ్చారు. మండలంలోని నూతక్కిలో భీమిరెడ్డి జానారెడ్డి, వల్లూరు భారతి ఆధ్వర్యంలో మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశాయగా ముఖ్యఅతిథిగా హాజరైన మధు మాట్లాడుతూ హిందువులు ముస్లింలు కలిసిమెలిసి ఉండాలని సూచించారు. అందరూ ఐక్యంగా ఉండి ఎన్ఆర్‌సిని, సిఎఎను వెనక్కి కొట్టాలని పిలుపునిచ్చారు. విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ఏకరూప సివిల్ కోడ్‌ను బిజెపి తెర మీదకు తెస్తోందని, దీన్ని హిందువులు, ముస్లింలు కలిసి ఐక్యంగా తిప్పి కొట్టాలని చెప్పారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయాల లబ్ధి పొందుతున్నాయని, ఈ కుట్రలను నిలువరించాలని అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, చంద్రబాబు లాంటి వారిని అరెస్టు చేసి వారిని భయభ్రాంతులకు, ఒత్తిళ్లకు గురిచేసి రాజకీయ లాభం పొందాలని బిజెపి చూస్తోందన్నారు. అన్ని ఘటనలనూ ప్రజలు జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, ఇ.అప్పారావు, ఎంఎ చిష్టి, కె.అజయ్ కుమార్, బాబు, బాజీ, మౌలాలి, జానారెడ్డి పాల్గొన్నారు.

ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు



ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలయ్యేలా ఫ్లైయింగ్ స్క్వాడ్ టీంలు అత్యంత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి ఆదేశించారు. మంగళవారం కమిషనర్ చాంబర్‌లో ఫ్లైయింగ్ స్క్వాడ్ టీంలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ బందాలు తమకు కేటాయించిన విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సీ-విజిల్ యాప్‌లో అందే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లోను నిర్దేశిత సమయంలో హాజరై పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని నిబందనలు పాటించని అభ్యర్థులపై కేసులు నమోదు చేయాలన్నారు. అనుమతి లేకుండా ప్రచారాలు, ర్యాలీలు చేసినా, అనధికార నగదు తరలించినా వెంటనే కేసులు నమోదు చేయలని, బృందంలో పోలీసు సిబ్బంది మరింత భాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బందాలు ఎక్స్‌పెండిచర్ టీంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో అక్రమాలను అడ్డుకోవడంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ ముందుండాలని, క్షేత్ర స్థాయిలో ఏ సమస్య ఎదురైనా తక్షణం తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. సమావేశంలో సెక్టోరల్ అధికారి శ్రీధర్, ఏఆర్‌ఓలు సునీల్, భీమరాజు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ నాగేంద్ర కుమార్, ఎక్స్పెండీచర్ టీం, ఫ్లైయింగ్ స్క్వాడ్ టీంలు పాల్గొన్నారు.



రంజాన్ వేళలు

ఇఫ్తార్ (బుధవారం సాయంత్రం) : 6.27

సహరీ (గురువారం ఉదయం) : 4.50



పన్ను వసూళ్లలో వెనకబడే కార్యదర్శులపై చర్యలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మండలంలోని 20 గ్రామాల్లో ఇంటి పన్ను వసూళ్లపై పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నరసరావుపేట డివిజనల్ పంచాయతీ అధికారి డాక్టర్ గుట్ట రమణయ్య మంగళవారం సమీక్షించారు. చిలకలూరిపేటలో ఇంటి పన్ను,మరియు ఇతర పన్నులు 63 శాతం వసూలైందని, దీన్ని 90 శాతం చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. పన్ను వసూళ్లలో వెనకబడిన పంచాయితీ కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల విస్తరణాధికారి పూర్ణచంద్రరావు, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.



మసీదు నిర్మాణం వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని వరవకట్ట జామియా మసీదు నిర్మాణ పనులను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తిచేసి ముస్లిమ్ సోదరులకు ప్రార్థన చేసుకునేందుకు అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో షేక్ కార్పోరేషన్ ఛైర్మన్ ఖజావలి మాష్టారు, మసీద్ కమిటి సభ్యులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



ముప్పాళ్లలో కన్నా నాగరాజు ప్రచారం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండల కేంద్రంమైన ముప్పాళ్లలో గుంటూరు నగర మాజీ మేయర్, టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ కుమారుడు నాగరాజు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలు వార్డుల్లోని ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు ఇచ్చి ఎన్నికల మేనిఫెస్టో గురించి చెప్పారు. కూటమి అధికారంలోకి వస్తే తల్లికి వందనం పథకం ద్వారా పిల్లల్ని చదివించడానికి ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇస్తామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. సాగు భారమై రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారికి అండగా ఉండేందుకు ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సహాయం చేస్తామని చెప్పారు. యువతకు 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తామని, ఇంటింటికి ఉచితంగా రక్షిత తాగునీటి అందిస్తామని చెప్పారు. పేదరికం రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు బి.నాగేశ్వరరావు, సిహెచ్.ముసలయ్య, కె.జార్జ్, ఎన్.చిన్న చంటి, మనోజ్, మీరావలి, రఫీ, కాశీం, కృష్ణ, వీరయ్య, శ్యాంసన్, ఎన్.శివ, మౌలాలి పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

ప్రజాశక్తి - వినుకొండ

ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. మండలంలోని చీకటిగలపాలెం అడ్డరోడ్డు వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద వినుకొండ పట్టణ సిఐ సాంబశివరావు, రూరల్ సిఐ సుధాకర్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. కర్నూలు, గుంటూరు, ప్రకాశం జిల్లా వైపు రాకపోకలు సాగించే వాహనాలను తనిఖీ చేశారు. చెక్‌పోస్ట్‌ల వద్ద పనిచేసే సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



మహిళా కూలీలను చిదిమేసిన ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

మూడు అంబులెన్స్‌ల ద్వారా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఈ ప్రమాదంతో అప్పాపురం గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. పని ముగించుకొని కాసేపట్లో ఇంటికి వస్తారు అనుకునే సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకోవడం పట్ల బంధుమిత్రులు తీవ్ర ఆవేదనను వెలిబుచ్చారు. అందరూ పేద, బలహీన వర్గాలకు చెందిన మహిళలు, పని చేసుకుంటే కానీ కుటుంబాలను పోషించుకోలేని వారే. ఘటనా స్థలిని పెదనందిపాడు ఎస్‌ఐ టి.రాజ్‌కుమార్ పరిశీలించి వాహనాలను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

రూ.20 లక్షల పరిహారమివ్వాలి

ఇదిలా ఉండగా మృతురాలి కుటుంబానికి రూ.20 లక్షల నష్టపరిహారం, వైకల్యానికి గురైన వారికి రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని, తీవ్ర గాయాలపాలైన వారికి రూ.రెండేసి లక్షల చొప్పున ఇవ్వాలని సిపిఎం పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు డిమాండ్ చేశారు. ప్రమాదం స్థలిని సిపిఎం నాయకులు పరిశీలించి క్షతగాత్రులను పరామర్శించారు. మృతి చెందిన వెంకాయమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఆర్థిక కష్టాలు..కుటుంబ సమస్యలు..

(మొదటి పేజీ తరువాయి)

రెండు ఘటనలు కాకతాళీయమే అయినా, రెండు ఘటనల్లోనూ ఒకటే కారణాలు స్పష్టమౌతున్నాయి. వీటన్నింటిని మించి సోషల్ మీడియా ప్రభావంతో మరో మహిళ ఆత్మహత్యాయత్నం చేసి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన కూడా ఈనెల 11న పట్టణంలో జరిగింది. సాలిపేటకు చెందిన గీతాంజలి(27) ఈనెల 4న జగనన్న కాలనీ పట్టా పొందింది. అదికూడా స్థానిక శాసనసభ్యుల చేతుల మీదుగా అందుకుని, ఆ సంతోషాన్ని ఓ యూ ట్యూబర్ ద్వారా సోషల్ మీడియాలో పంచుకుంది. దీనిపై పాజిటివ్, నెగిటివ్ కామెంట్స్ సోషల్‌మీడియాలో చక్కర్లు కొట్టాయి. దీంతో ఆమె మనస్తాపానికి గురై ఏదో తేదీన రైలు కింద పడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అయితే తీవ్రంగా గాయపడిన ఆమెను గుంటూరు వైద్యశాలకు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ 11న మృతి చెందింది. ఈ ఘటన కూడా పెద్ద దుమారమే రేపింది. ఇలా వరుస ఘనటలు తెనాలి ప్రాంతంలోనే చోటు చేసుకోవటం చర్చనీయాంశమైంది. ఈ ఘటనల్లో ప్రశ్నార్థకంగా మగిలే అంశాలున్నాయి. ఆధునిక జీవన శైలిపై పరుగులు పెట్టడం అప్పుల ఊబిలోకి నెడుతుందా. లేదా పెరుగుతున్న నిత్యావసరాల ధరలతో సామాన్యుడు మనుగడ సాగించలేక అప్పులపాలై పోతున్నాడా? కుటుంబ పోషణకు ఎంచుకున్న చిన్నపాటి వ్యాపారాల్లో పోటీ ఆర్థికంగా కుంగదీస్తోందా? వ్యవసాయంలో యాంత్రీకరణ కారణంగా ఉపాది కోల్పోయి, కుటుంబం కోసం అప్పుల పాలవుతున్నారా? ఈ ప్రశ్నలన్నీ సామాన్యుల మదిని తొలిచేస్తున్నాయి. ప్రభుత్వాలు సామాన్యుల జీవన శైలి మెరుగుకు కొంతైనా భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది.

అర్చకులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తూర్పు గోదావరి జిల్లా కాకినాడ పట్టణం శివాలయంలో అర్చకులపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బ్రాహ్మణ సాధికార కమిటీ అధికార ప్రతినిధి గూడూరు శేఖర్ డిమాండ్ చేశ్యారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాకినాడ శివాలయంలో అర్చకులుగా పని చేస్తున్న సాయిశర్మ, విజయ్ కుమార్‌శర్మపై ఆలయంలో భక్తుల ముందే దాడికి పాల్పడటం దుర్మార్గమన్నారు. అర్చకులను కాళ్ళతో తన్ని భౌతిక దాడికి పాల్పడిన మాజీ కార్పొరేటర్ సిరియాల చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడ్డ నిందితునికి మద్దతిస్తున్న ఆలయ కార్యనిర్వాహక అధికారిపై కాకినాడ జిల్లా దేవాదాయ శాఖ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. టిడిపి హయాంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా రూ.285 కోట్లతో 1.62 లక్షల మంది పేద బ్రాహ్మణ కుటుంబాలకు మేలు జరిగిందని, పెళ్లి కానుక, విదేశీ విద్య, వేద విద్య, వాహన పథకం కింద రూ.30 కార్లను, అనేక సంక్షేమ పథకాలను నేరుగా బ్రాహ్మణ కుటుంబాలకు అధించారని అన్నారు. బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీని నిర్మించి ఘనత టిడిపికి దక్కుతుందన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మంది బ్రాహ్మణ కుటుంబాలు రానున్న ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పడం ముఖ్యమన్నారు. సమావేశంలో మహేశ్వరభట్ల శ్రీనివాసరశర్మ, పాలపర్తి సుధీర్, రాణి రామకృష్ణ, కృష్ణమూర్తులు, మాజేటి రమణ, ఆమంచి వెంకటరావు శాస్త్రి, ధూళిపాళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్

పనితీరు బేరీజుతో ఓటేయండి : వైసిపి

కుంకలగుంట్లలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి - నకరికల్లు

నవరత్నాల ద్వారా అర్హతున్న ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనని నరసరావుపేట వైసిపి ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. మండలంలోని కుంకలగుంట్ల నుండి మంత్రి అంబటి రాంబాబుతో కలసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈ ఎన్నికలు పేదవారికి, పెత్తందాలకు మధ్య జరుగుతుందని, ప్రతి ఒక్కరూ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా పనిచేసేలా ఓటేయాలని కోరారు. అభివృద్ధి అంటే.. గ్రామ స్వరాజ్యం ద్వారా గ్రామాలకు తీసుకువచ్చిన ఘనత వైసిపిదన్నారు. గత ప్రభుత్వ పనితీరు, జగనన్న ప్రభుత్వ పనితీరును బేరీజు వేసుకుని ఓట్లు వెయ్యాలన్నారు. అంబటి రాంబాబు మాట్లాడుతూ సత్తెనపల్లి నియోజకవర్గంలో మూడోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గంలో విశ్వాస ఘాతకులకు, విశ్వాస పాత్రులకు మధ్య పోటీ జరుగుతుందన్నారు. తొలుత అనిల్ కుమార్ యాదవ్, అంబటి రాంబాబుకు వైసిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. నాయకులు గీత వాసంతి, శివారెడ్డి, జి.నాగభూషణ్‌రెడ్డి, సిహెచ్.విజయభాస్కర్‌రెడ్డి, బి.రాఘవరెడ్డి, ఎంపీపీ అనురాధ, వైస్ ఎంపీపీలు ఎం.ప్రవీణ్ కుమార్‌రెడ్డి, హుస్సేన్‌బి, బాష, వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.



ముస్లిమ్ పెద్దలతో మాట్లాడుతున్న డాక్టర్ చదలవాడ అరవిందబాబు

సంక్షేమానికి కట్టుబడిఉన్నాం.. అసోహలు వీడండి

ముస్లిమ్ నాయకులతో చదవలవాడ అరవిందబాబు సమావేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ముస్లిమ్ మైనార్టీలు అసోహలు వీడాలని, వారి సంక్షేమానికి టిడిపి కట్టుబడి ఉందని టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం గుంటూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ముస్లిములతో ఆయన సమావేశమయ్యారు. టిడిపి హయాంలో మైనార్టీలకు అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్‌ను దూషించారని చెప్పారు. 'నారా హమారా - టిడిపి హమారా' అంటూ ముస్లిం నేతలు చంద్రబాబు నాయుడిని అక్కున చేర్చుకున్నారని చెప్పారు. దుల్హన్ పథకం, రంజాన్ తోఫా, షాది ముబారక్ వంటి పథకాలను రద్దు చేసిన మైనార్టీ వ్యతిరేక వైసిపి అని, ఆ పార్టీ చేసే అసత్య ప్రచారాలను నమ్మొద్దని కోరారు. నరసరావుపేటలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనుచరులు మసీదు విషయంలో ప్రశ్నించిన ముస్లిం సోదరుడు ఇబ్రహీంను హత్య చేయించారని విమర్శించారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చాక ముస్లిములకు మెరుగైన సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పారు. మైనార్టీలంతా అపోహలు వీడాలని, ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపికి కూటమికి అండగా నిలవాలని తన గెలుపునకు కృషి చేయాలని కోరారు.

జైలును తనిఖీ చేసిన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి.లీలావతి మంగళవారం జిల్లా జైలును తనిఖీ చేశారు. జైలులో ఉన్న లీగల్ సర్వీసెస్ క్లినిక్‌ను సందర్శించారు. అక్కడ ఉన్న ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం గురించి పలు సూచనలు చేశారు. జైల్లో ఒక్క ముద్దాయి కూడా న్యాయ సహాయం పొందకుండా ఉండకూడదని, ప్రతి ఖైదీకి ఉచిత న్యాయ సహాయం త్వరితగతిన అందించటానికి తగు సూచనలు చేశారు. తరువాత వంటశాలను పరిశీలించి అక్కడ ఖైదీలకు అందించే ఆహారాన్ని రుచి చూసి సంతప్తి వ్యక్తం చేశారు. జైలు సిబ్బందికి వంటశాలలో తీసుకోవాల్సి జాగ్రత్తల గురించి సూచించారు. ఖైదీలను భోజనం తదితర సదుపాయాల గురించి వాకబు చేయగా వారందరు సంతప్తి వ్యక్తం చేశారు. అలాగే మహిళా ఖైదీలను వారికి అందుతున్న సదుపాయాలను పరిశీలించారు. అక్కడున్న ఖైదీలను కలవడానికి వచ్చిన వారి కుటుంబ సభ్యులకు కూడా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.వారికి ఉన్న హక్కుల గురించి విపులంగా విశదీకరించారు.

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE III ADDL.JUNIOR CIVIL.JUDGE::GUNTUR
I.A No: 393 / 2022 and
O.S.No: 1281 /2022

Between:
Mannepalli Benarji. .....Petitioner/ Plaintiff
AND
Javwadi Gopala Krishna
@ Gopala Krishna Rao & Others
...Respondents/ Defendants

To,
R-1/D-1: Javwadi Gopala Krishna @ Gopala Krishna Rao,S/o.Late Krishna Rao,R/o.Door No.3-38, Pedavadlapudi (Vil), Mangalagiri (Md), Guntur Dist.

పై నెంబరు దావా O.S No: 1281/2022 లో మరియు సదరు దావాలోని I.A No: 393/2022 లో 1వ ప్రతివాది/ 1వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు/నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా,సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:25-04-2024న ఉ.గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:25-04-2024

వింత రవి సంజీవ రెడ్డి,
వింత చంద్రశేఖర రెడ్డి,
పిటీషనర్/ వాది తరపు అడ్వకేట్స్,
గుంటూరు.,సెల్: 7013267626

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ నరసరావుపేట.
IP: NO. 11/2024

Between:
చుక్కబొట్ల శ్రీనివాస్ ... పిటిషనర్
మరియు
R1)చుక్కబొట్ల సుబ్బయ్య S/o నరసింహయ్య.
R2) పరుచూరి పవన్ S/o పాములు.
R3) గంగనబోయిన శ్రీను S/o వెంకయ్య
R4) పాపిశెట్టి సుబ్బారావు S/o నాగయ్య.
R5) గుంతకల్లు శ్రీను S/o నరసయ్య.
R6) చుక్క బొట్ల నరసింహారావు S/o వెంకటేశ్వర్లు.
R7) కుర్ర వెంకటసుబ్బయ్య S/o వెంకటనరసయ్య.
R8) నాసిన గాలెమ్మ W/o సుబ్బయ్య.
R9) దండె బాలస్వామి S/o పుల్లయ్య ..రెస్పాండెంట్స్
Note: R1 to R 9 are R/o ఆరేపల్లి ముప్పాళ్ళ గ్రామం & పోస్ట్ ఈపూరు మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబర్ ఐ.పి లో పిటిషనర్ ఇందలి రెస్పాండెంట్స్ వద్ద నుండి చేసిన నగదు అప్పులు తీర్చేలేని పరిస్థితులలో ఉండి పై. నెం ఐపిలో తనను ఇన్సాల్వెంటుగా డిక్లేర్ చేయమని కోరుతూ పై నెం ఐపి దాఖలు చేసి ఉన్నాడు. సదరు ఈ ఐపిలో చూపబడిన రెస్పాండెంట్స్ కాకుండా ఇంకనూ ఎవరికైనా పిటీషనర్ డబ్బు బాకీ ఉన్న యెడల ఈ పేపర్ నోటీసు ద్వారా పై కోర్టు వారి ఎదుట ది.3-04-2024 ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

ఇట్లు.
మేదరమెట్ల నాగేశ్వరరావు, BA., BL
అడ్వకేట్, H.No 12-7-3/A, ప్రకాష్ నగర్,
నరసరావుపేట టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
Cell.No: 9949067505

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS.No.160/2021

Between:-
అడ్డగడ రామయ్య ..... వాది
మరియ
పిన్నక వెంకటప్పయ్య (died) & ఇతరులు
.... ప్రతివాదులు

1) పిన్నక ప్రసాద్, S/o. వెంకటప్పయ్య, 54 సం.లు, డోర్ నెం. 401, శారదా అపార్ట్ మెంట్స్, గుజ్జనగుండ్ల, గుంటూరు. D.M.C., గుంటూరు
2) చిమటా పద్మావతి, W/o హరిబాబు 52 సంలు , H. No. 503, శ్రీనివాస అపార్ట్మెంట్,1 వ లైను గుజ్జనగుండ్ల, గుంటూరు D.M.C. గుంటూరు.

పై నెంబరుగల దావాలో మీకు ఎన్నిసార్లు పైకోర్టు వారు దావా సమన్లు పంపినను మీకు నోటీసులు ముట్టని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా ది :02-04-2024న మీకు నోటీసు నిమిత్తం వాయిదా అయివున్నది. కావున వాయిదా రోజున కోర్టు వారి ఎదుట ఉ 10-30 ని.లకు మీరు స్వయంగా గాని మీ తరపు వకీలు గారి ద్వారా హాజరై మీకుగల అక్షేపణలు తెలుపుకోగలరు లేనియెడల మీ పరోక్ష మందు తీర్మానించ బడును.

వాయిదా తేది : 02-04-2024.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు
తెలనాకుల సురేష్ బాబు, B.com,LLB
అడ్వకేట్ , లైబ్రరీ స్ట్రీట్,
పర్చూర్-523169,బాపట్ల జిల్లా.
సెల్:- **9440333262**

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ నరసరావుపేట
IP: NO. 12/2024

Between:
11) చుక్కబొట్ల అచ్చయ్య ...పిటిషనర్
మరియు
R1) కాలాస్తి సాంబశివరావు S/o హనుమంతరావు.
R2) గుమ్మళ్ల కోటయ్య S/o సుబ్బయ్య
R3) చుక్కబొట్ల శ్రీను S/o రాముడు
R4) గడ్డం కృష్ణ S/o కోటేశ్వరరావు
R5) వంగల నరసింహారావు S/o సుబ్బారావు
R6) సగినాల కోటేశ్వరరావు S/o వెంకట్రావు.
R7) గుంటకల వెంకటనారాయణ S/o చిన కోటయ్య
R8) గంగనబోయిన సూర్యనారాయణ S/o రమణారావు
R9) బాలిరెడ్డి రమణారెడ్డి S/o సుబ్బారెడ్డి
R10) వినకొండ అశోక్ S/o జగన్నాథం.
R11) కోరముట్ల వెంకట నారాయణS/o వెంకయ్య
R12) వంగపాటి సుబ్బారావు S/o ముసలయ్య.
...రెస్పాండెంట్స్
Note: రెస్పాండెంట్స్ **R1 to R12 are R/o**. ఆరేపల్లి ముప్పాళ్ళ గ్రామం & పోస్ట్ ఈపూరు మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబర్ ఐ.పి లో పిటిషనర్ ఇందలి రెస్పాండెంట్స్ వద్ద నుండి చేసిన నగదు అప్పులు తీర్చేలేని పరిస్థితులలో ఉండి పై. నెం ఐపిలో తనను ఇన్సాల్వెంటుగా డిక్లేర్ చేయమని కోరుతూ పై నెం ఐపి దాఖలు చేసి ఉన్నాడు. సదరు ఈ ఐపిలో చూపబడిన రెస్పాండెంట్స్ కాకుండా ఇంకనూ ఎవరికైనా పిటీషనర్ డబ్బు బాకీ ఉన్న యెడల ఈ పేపర్ నోటీసు ద్వారా పై కోర్టు వారి ఎదుట ది. 3-04-2024 న ఉదయం 10.30 ని.లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

ఇట్లు.
మేదరమెట్ల నాగేశ్వరరావు, BA., BL
అడ్వకేట్, H.No 12-7-3/A, ప్రకాష్ నగర్,
నరసరావుపేట టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
Cell.No: 9949067505

SATTENAPALLE MUNICIPALITY : SATTENAPALLE

e-Procurement Short Tender Notice
Short Tender Notice No. 42/2023-24/E1/SAPMPLTY, Dt.26-03-2024

1.	No. of Works	1.00 No
2.	Total Value of Works	15.00 Lakhs
3.	Bid Document Download Starting Date	27-03-2024 11-00 AM
4.	Bid Document Download End Date	04-04-2024 2-00 PM
5.	Last Date & Time for receipt of bids	04-04-2024 3-00 PM
6.	Bid Opening Date	04-04-2024 4-00 PM

Further details can be seen @ e-Procurement market place at **www.tender.apeprocurement.gov.in**

Sd/- Commissioner,
Sattenapalle Municipality, Sattenapalle.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE IV ADDL.SENIOR CIVIL JUDGE:: GUNTUR
O.S.No:610 /2015

Between:
Neelam Siva Sankar .... Plaintiff
And
Kongalla Venkata Ramesh Babu and Others ....Defendants

To,
D-3: Pasumarthy Satya Narayana,S/o.Mallikharjuna Rao,
D-4: Pasumarthy Radhika,W/o.Satya Narayana ,Both are R/o . Door No.22-2-30/B,Rangaraju Vari Veedhi, Lalapet, Guntur.

పై నెంబరు దావాలో **3&4**వ ప్రతివాదులు అయిన మీకు సమన్లు నిమిత్తము శ్రీకోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది: 04-04-2024కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని,మీ తరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణ లు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:04-04-2024

బాపతు రామకోటి రెడ్డి,
వాది తరపు న్యాయవాదీ,
సి-93, 6/1వలైను, యస్.వి.యన్.కాలనీ,
గుంటూరు. సెల్: 6302 065 600

షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం

ప్రజాశక్తి - నకరికల్లు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లోని గృహపకరణాలు కాలిపోయిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం చల్ల గుండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఎదురుగా గల గాదె.అంజమ్మ ఇంట్లో మంగళ వారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లోని వస్తువులు, సర్టిఫికెట్లు కాలిపోయాయని సుమారు మూడు లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. సంఘటనా స్థలాన్ని విఆర్వో యువరాజ్ పరిశీలించి నివేది కను తాసిల్దార్ అందజేశారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, అంగలకుదురు

టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా, తెనాలి మండలం, అంగలకుదురు గ్రామపంచాయతీకి ఈ దిగువ తెల్పిన షెడ్యూల్‌లో చూపిన మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని ది. 8-04-2024వ తేదీ మధ్యాహ్నం 3-00 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం.4-00 వరకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్‌లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	టెండరు వివరములు	ధరావత్తు రూ॥
1.	2024-25 సం॥నకు టెండరు పద్ధతిపై పారిశుధ్య సిబ్బంది పోస్టు 14 మనిషి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2025)	50-00
2.	2024-25 సం॥నకు టెండరు పద్ధతిపై శానిటరీ మేస్త్రి పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2025)	50-00
3.	2024-25 సం॥నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రీషియన్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2025)	50-00
4.	2024-25 సం॥నకు టెండరు పద్ధతిపై లైబ్రేరియన్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2025)	50-00
5.	2024-25 సం॥నకు టెండరు పద్ధతిపై పంపు మెకానిక్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2025)	50-00
6.	2024-25 సం॥నకు టెండరు పద్ధతిపై ట్రాక్టర్ డ్రైవర్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2025)	50-00
7.	2024-25 సం॥నకు టెండరు పద్ధతిపై కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2025)	50-00

(సం॥) జి.ప్రసాదరావు,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, అంగలకుదురు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, అంగలకుదురు

టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా, తెనాలి మండలం, అంగలకుదురు గ్రామపంచాయతీకి ఈ దిగువ షెడ్యూల్‌లో చూపబడిన సామానులు సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ దిగువ సంతకం చేసిన వారిచే ది. 8-04-2024వ తేదీ మధ్యాహ్నం 3-00 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం.4-00 వరకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్‌లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	సప్లయి చేయవలసిన సామాను వివరములు	ధరావత్తు రూ॥
1.	2024-25 సం॥నకు పబ్లిక్ హెల్త్ సామానులు సప్లయి చేయుట	1000-00
2.	2024-25 సం॥నకు మంచినీటి పంపుల విడిభాగములు సప్లయి చేయుట	1000-00
3.	2024-25 సం॥నకు పి.డబ్ల్యు.ఎస్ సామానులు సప్లయి చేయుట	--
4.	2024-25 సం॥నకు స్టేషనరీ సామానులు సప్లయి చేయుట	500-00
5.	2024-25 సం॥నకు గ్రామ పంచాయతీ ఏరియాలో ఆర్.సి.సి పార్కింగు బెంచీలు ఏర్పాటు చేయుట	--
6.	2024-25 సం॥నకు గ్రామ పంచాయతీ సరిహద్దులలో సుస్వాగతం-నమస్తే బోర్డులు ఏర్పాటు చేయుట	--

(సం॥) జి.ప్రసాదరావు,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, అంగలకుదురు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

బంగారం, నగదు అపహరణ

ప్రజాశక్తి - మాచర్ల :స్థానికని నెహ్రూ నగర్ రెండో లైన్ లో నివాసం ఉంటున్న అన్నపురెడ్డి రవణమ్మ ఇంట్లో మంగళవారం సాయంత్రం చోరీ జరిగింది. రమణమ్మ పాత మాచర్లలోని బంధువులు ఇంటికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూసుకునేసరికి ఇంటి తాళం పగలగొట్టి వున్నది. చూసుకోగా ఇంట్లో ఉన్న 30 వేల రూపాయలు నగదు, చెవి దిద్దులు, గొలుసు అప హరణకు గురైనట్లుగా రమణమ్మ తెలిపింది. ఈ మేరకు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. కొద్దిరోజుల క్రితం పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో కూడా తాళం వేసిన ఇంట్లో దొంగలు పడి దోచుకు వెళ్లారని, పోలీసులు నిఘా పెంచి దొంగతనాలు జరక్కుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు కవాతు

ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు అన్నవరం, రాజుపాలెం, పుసులూరులో కేంద్ర బలగాలతో మార్చి ఫాస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా భద్రత కలిగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రైనింగ్ డిఎస్పిలు, పెదనందిపాడు పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, కొరిటెపాడు, రామన్నపేట, 1వ లైను, డోర్ నెం. 4-2-33రు కాపురస్తులు గద్దె శేషగిరి రావు గారి కుమార్తె గద్దె హరిత గారి నుండి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు అయిన గద్దె శేషగిరి రావు గారి కుమార్తె గద్దె హరిత గారు పొత్తూరు గ్రామ డి. నెం.112-C నందలి య.0.46.3/4 సెంట్లు (య.0.23 సెంట్లు + య.0.23.3/4 సెంట్లు) భూమిని ది.24-07-2021న గుంటూరు జిల్లా, గుంటూరు రూరల్ మండలం, పొత్తూరు గ్రామ కాపురస్తులు గరికపాటి చలమయ్య గారి కుమారుడు గరికపాటి మంగా రావు గారి నుండి క్రయం పొంది వారిచే నా క్లయింటు పేరిటికి నల్లపాడు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రెండు వేర్వేరు దస్తావేజు **నెం.4331/2021** మరియు **4332/2021** ర్లుగా రిజిస్టరు కాబడినట్టి రెండు వేర్వేరు విక్రయ దస్తావేజుల రీత్యా నా క్లయింటుకు సంక్రమించి నా క్లయింటు సర్వ, సంపూర్ణ, స్వాధీనానుభవ హక్కు భుక్తములతో అనుభవించుచున్నట్టి పై తెలిపిన ఆస్తికి సంబందించిన ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజులు అయినట్టి గుంటూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడినట్టి రెండు వేర్వేరు విక్రయ దస్తావేజులు అయిన దస్తావేజుల **నెం.4240/1980** మరియు **736/1974** తీసుకొని ది.23-03-2024న ఉదయం గం. 11:00 సమయంలో సదరు నా క్లయింటు వారి నివాసము నుండి నల్లపాడు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు నందు ఈ.సి. తీసుకొను నిమిత్తం పైన తెలిపిన దస్తావేజులను తీసుకొని వెళ్లగా సదరు పైన తెలిపిన రెండు వేర్వేరు ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజులు అయిన దస్తావేజు నెం.**4240/1980** మరియు **736/1974**ర్లు కనబడలేదు, ఎక్కడో పోయినవి, ఎంత వెదికినను దొరకలేదు. కావున సదరు రెండు వేర్వేరు ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజులు అయిన దస్తావేజు నెం.**4240/1980** మరియు **736/1974**ర్లు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింద తెలిపిన చిరునామాకు తెలియజేయగలరు. మరియు సదరు పైన తెలిపిన ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజులను ఉపయోగించి ఎవరైనా ఎటువంటి లావాదేవీలు జరిపినా సదరు లావాదేవీలు నా క్లయింటును మరియు సదరు ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజులకు సంభందించిన ఆస్తిని బైండు చేయజాలవు మరియు సదరు వ్యక్తులు నా క్లయింటు తీసుకొనే సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యత వహించవలసి వస్తుంది.

యార్లగడ్డ రవి, న్యాయవాది
జి.యం.పి.నెం.229, 3వ లైను,
రాజేంద్ర నగర్, గుంటూరు-522 006,
సెల్: 77024 02777, 94404 31260



పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న అధికారులు

పార్టీ ఖర్చుల వివరాలు తెలపండి

ప్రజాశక్తి - పెదకూరపాడు

పార్టీల ఖర్చుల వివరాలను తెలియజేయాలని పెదకూరపాడు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీరాములు, అసిస్టెంట్ ఎక్స్‌పెండీచర్ ఆఫీసర్ వెంకటరమణ కోరారు. ఈ అంశమై స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం మంగళవారం నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు ఖర్చులు వివరాలపై అవగాహన కల్పించారు. పార్టీ ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు తమకు తెలపాలని, నిబంధనలు మీరితే ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుందని చెప్పారు. సమావేశంలో తహసిల్దార్ ప్రభాకర్‌రావు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.



కాశిపాడులో కవాతు చేస్తున్న బిఎస్‌ఎఫ్ పోలీసులు

అసాంఘిక చర్యలకు పాల్పడొద్దు

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని కాశిపాడు, తమ్మవరంలో బిఎస్ఎఫ్ పోలీసులు మంగళవారం కవాతు నిర్వహించారు. పెదకూరపాడు ఎస్సై వెంకట్రావు మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించినా అసాంఘిక చర్యలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ రామచంద్రరెడ్డి

అధికారంలోకి వస్తే 5 గ్యారెంటీలు అమలు

ప్రజాశక్తి - మాచర్ల

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 5 గ్యారెంటీలను అమలు చేస్తుందని ఆ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టరు యరమల రామచంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు గ్యారెంటీల పోస్టర్లను స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మంగళవారం విడుదల చేసి మాట్లాడారు. 1926 నుండి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసిందన్నారు. ఈ నేపథ్యంలో వర్కింగ్ కమిటీలో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం సమానత్వ నాయ్యం, నారి న్యాయం, రైతు న్యాయం, కార్మిక న్యాయం, యువ న్యాయంతో దేశంలోని అన్ని వర్గాలకు సమగ్రంగా న్యాయం చేసే విధంగా ఈ 5 గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు, దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు ప్రజలు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో షేక్ బాబు, కొమ్ము కోటేశ్వరరావు, గౌరి ప్రసాదు, నాగరాజు, నాసర్ పాల్గొన్నారు.

బళ్ల దూకుడు.. చెవులకు చిల్లులు..

- నరసరావుపేటలో అస్తవ్యస్తంగా ట్రాఫిక్
- వాహనాలు 40 శాతం పెరిగినా విస్తరణకు నోచని రహదార్లు
- ఒక్కచోటే సిగ్నలింగ్ వ్యవస్థ.. మితిమీరుతున్న ఆకతాయిలు



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో రోజురోజుకూ వాహనాల రద్దీ పెరుగుతోంది. ఇందుకనుగుణంగా రహదార్లను విస్తరించకపోవడంతో వాహనదార్లతోపాటు పాదచారులు, దుకాణదార్లకూ అవస్థలు తప్పడం లేదు. దీనికితోడు పలువురు ర్యాష్ డ్రైవింగ్‌తో ఇతరులను మరింత ఆందోళనకు గురిచేస్తున్నారు.





పల్నాడు జిల్లా కేంద్రంగా నరసరావుపేట ఏర్పడ్డాక సాధారణం కంటే 40 శాతం పైగా ట్రాఫిక్ పెరిగింది. ప్రధానంగా పల్నాడు రోడ్డు నుండి అనేక దుకాణ సముదాయాలు, హాస్పిటళ్లు ఉన్న మల్లమ్మ సెంటర్‌కు ప్రజలు అధిక సంఖ్యలో వస్తుంటారు. మల్లమ్మ సెంటర్ మీదుగా గుంటూరు రోడ్డు, సత్తెనపల్లి రోడ్డు, వినుకొండ రోడ్డుకు వెళ్లాలంటే నరకప్రాయంగా అనిపిస్తోంది. కొందరు మితిమీరిన వేగంతో దూసుకెళ్లడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉదయం 8 గంటల నుండి 11 గంటలలోపు పట్టణంలోని ప్రధాన మార్గాలలో వివిధ పాఠశాలల, కళాశాలల బస్సులతో పాటు వివిధ వత్తులపై వచ్చే పోయే వాహనాలు ప్రజలతో ఎక్కువ రద్దీగా ఉటోంది. పట్టణ శివారులో నిత్యం ఏదొక ప్రాంతంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

నరసరావుపేట పట్టణంలో 2.80 లక్షల మందికి పైగా జనాభా 1.80 లక్షలకు పైగా ద్విచక్ర వాహనాలు 3 వేలకు పైగా ఆటోలు, 4 వేల కార్లు, బయట నుండి వచ్చే పోయే ఇతర వాహనాలు ఆటోలు మరో 1000కి పైగా నిత్యం పట్టణంలో రాకపోకలు సాగిస్తుంటాయి. పట్టణంలో ఒక్క మల్లమ్మ సెంటర్ మినహా మరే ప్రాంతంలో సిగ్నల్ వ్యవస్థ లేకపోవడంతో ట్రాఫిక్ కంట్రోల్ చేయడం పోలీసు సిబ్బందికి సవాలుగా మారింది. ఇరుకు రోడ్లపై యువత ద్విచక్ర వాహనాలపై వేగంతో వెళ్తుంటారు. వీరువెళ్లే వేగానికి పక్కనున్న వాహనదారులు, పాదచారులు భయపడుతున్నారు. వీరు వెళ్లే వేగానికి ఎవరు అడ్డు వచ్చినా వేగానికి ఢీకొంటే ప్రాణాలు పోవడం ఖాయం. పైగా ఆకతాయిలు విపరీతమైన శబ్దాలతో వాహనాలు నడుపుతున్నారు. ఓ వైపు ట్రాఫిక్ పోలీసులు, సివిల్ పోలీసులు ఎక్కువ శబ్దాలతో వెళ్తున్న వాహనాల పొగగొట్టాలు తీసేస్తున్నా పరిస్థితులలో మార్పు ఉండడం లేదు. దీంతో చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు ఆ శబ్దాలకు భయపడుతున్నారు.

మితిమీరిన వేగంతో భయంభయం

పట్టణంలో తిరిగే వాహనాల్లో ఎక్కువ మంది వాహనచోదకులకు డ్రైవింగ్ లైసెన్సులు లేవు. కనీస పరిజ్ఞానం లేకుండా మైనర్లు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. 18 ఏళ్లలోపు వారే వాహనాలు నడుపుతున్నారు. నిబంధనల ప్రకారం 18 ఏళ్ల నిండకుండా డ్రైవింగ్ లైసెన్సు ఇవ్వరు. దీంతో వారే తరచూ ప్రమాదాలకు గురవుతూ మరి కొందరిని ప్రమాదాలకు గురి చేస్తున్నారు. లైసెన్సు, ఆర్సీ, బీమా పత్రాలు లేకుండా వాహనాలు నడిపే వారికి కౌన్సెలింగ్ ఇచ్చి అతివేగం వలన కలిగే అనర్దాలు, రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం వల్ల కలిగే అనార్థాల గురించి యువతకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

మైనర్లకు వాహనాలిస్తే కఠిన చర్యలు : డీఎస్పీ వర్మ

ఎవరైనా మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతున్నట్లు గుర్తిస్తే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం. పట్టణంలో ద్విచక్ర వాహనం,కారు,ఆటో ఇతర వాహనాలు 20 నుండి 30 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగంతో వాహనాలు నడపరాదు. అధిక శబ్దం చేస్తూ వెళ్లే వాహనాలపై నిఘా పెంచుతాం. పట్టణంలో ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకుంటాం. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు వివరించి ప్రమాదాల నివారణకు కృషి చేస్తాం.



విలేకర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు గజ్జల బ్రహ్మారెడ్డి

సిఎం హామీనిచ్చారు... కలిసి పనిచేస్తాం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కొద్ది నెలలుగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి వ్యవహారశైలిని నిరసిస్తూ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై తిరుగుబాటుబావుటా ఎగురవేసిన వైసిపి సీనియర్ నేత, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిపై అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డికి సీటు కేటాయిస్తే ఓడిస్తామని, గోపిరెడ్డికి కాకుండా వేరే ఎవరికి ఇచ్చినా గెలిపిస్తామని చెప్పిన డాక్టర్ గజ్జల ఇటీవల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో భేటి అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డికి టికెట్ కేటాయించిన అనంతరం సోమవారం డాక్టర్ గజ్జలతో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి జరిపిన చర్చలతో సయోధ్య కుదిరింది. ఈ నేపథ్యంలో మంగళవారం డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి నివాసంలో అనుచరులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఒక కుటుంభంలో అన్నదమ్ముల మధ్య చిన్నచిన్న సమస్యలు రావడం సహజమని, తనకు గజ్జల బ్రహ్మారెడ్డికి మధ్య వ్యక్తులు కొంత దూరం పెంచారని, ఇటువంటి పోరబాట్లు రాకుండా కలిసి పని చేస్తామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో 3వ సారి నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగురవేసి హ్యాట్రిక్ సాధిస్తామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన పథకాలతో అన్ని వర్గాల ప్రజల్లో వైసిపి సుస్థిర స్థానం సంపాదించిందని, రానున్న ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి రావడం తథ్యమని చెప్పారు. డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, అతని తనయుడు డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి మాట్లాడుతూ తమతో భేటీ అయిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని, నియోజకవర్గంలో గెలుపుకు సహకరించాలన్న సూచన మేరకు చిన్నచిన్న విభేదాలు ప్రక్కన పెట్టి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డితో కలిసి పని చేసి రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగురవేస్తామని అన్నారు.



తండ్రీకొడుకుల చిత్రాలకు బహుమతులు

ప్రజాశక్తి - వినుకొండ : సేవ్ స్పారోస్ పేరుతో ఈనెల 23 వ తేదీన విజయవాడ స్ఫూర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన చిత్రకళా పోటీల్లో వినుకొండ చిత్రకారుడు వజ్రగిరి జెస్టిస్ సీనియర్ చిత్రకారుల విభాగంలో తృతీయ బహుమతి లభించింది. ఆయన కుమారుడు బెన్‌జేసన్‌కు సబ్ జూనియర్ స్టూడెంట్స్ విభాగంలో మొదటి కన్సోలేషన్ బహుమతి లభించిందని నిర్వాహకులు స్ఫూర్తి శ్రీనివాస్ మంగళవారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వినుకొండకు చెందిన ప్రముఖచిత్రకారులు రాజకీయ ప్రముఖులు, కవులు కళాకారులు పాస్టర్లు ఉపాధ్యాయులు వివిధ కళా సంస్థల ప్రతినిధులు జెస్టిస్‌కు, జేసన్‌కు అభినందనలు తెలిపారు.

ఇంటర్ లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - రెంటచింతల : జెట్టిపాలెం మోడల్ స్కూల్‌లో 2024 -25 విద్య సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసి కోర్సుల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలని, ఈనెల 28 నుంచి మే 22 లోగా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.200, ఎస్సీ, ఎస్టీలు రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

పెమ్మసాని క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-గుంటూరు

పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా దేశం కోసం ప్రాణాలు సైతం అర్పించిన మహానేత సద్దాం హుస్సేన్ గురించి అనుచిత విమర్శలు చేసిన డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ వెంటనే తమ వ్యాఖ్యలను విరమించుకొని, ముస్లింలకు క్షమాపణ చెప్పాలని వైసిపి డాక్టర్ సెల్ గుంటూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ వై. షేక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ పెమ్మసాని చంద్రశేఖర్ అమెరికా సంస్కృతిని, అక్కడి తుపాకీ సంస్కృతిని తీసుకురావాలని చూస్తున్నారని, ఇక్కడి ప్రజలు ప్రశాం తంగా, సోదరభావంతో ఉంటున్నారని అన్నారు. ఎన్డీఏ కూటమి దేశానికే అత్యంత ప్రమాదకారి అని అన్నారు. ఇప్పటికే టిడిపి మతతత్వ పార్టీ అయిన బిజెపితో పొత్తు కుదుర్చుకొని ముస్లింలను అణగదొక్కాలని కంకణం కట్టు కుందన్నారు. అయితే తన ప్రసంగాల ద్వారా పెమ్మసాని చంద్రశేఖర్ తన నిజస్వరూపాన్ని బయటపెట్టారని అన్నారు వెంటనే ముస్లింలకు క్షమాపణ చెప్పకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

దేశ భవిష్యత్తులో యువత పాత్ర కీలకం

ఓటు హక్కును వినియోగించుకోవాలి : శ్రీ చైతన్య జూనియర్‌కళాశాల విద్యార్థులతో కమిషనర్ ప్రతిజ్ఞ



ప్రజాశక్తి తెనాలి

దేశ భవిష్యత్తులో యువత పాత్ర కీలకమైందని, వారు చైతన్యవంతులై సమాజ శ్రేయస్సుకు ముందుకు రావాలని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కె.అనూష అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ యువతరం ముందుకు వచ్చి, తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని, తనతో పాటు చుట్టుపక్కల ఉన్న వారిని కూడా చైతన్య పరచాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ ఎంతో గొప్పదన్నారు. మే 13 వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఓటు హక్కు పొందిన యువతీ యువకులు స్వచ్ఛందంగా ఓటు ను వినియోగించుకుని, మంచి నాయకులను ఎన్నుకోవటం ద్వారా దేశాభివద్ధికి తోడ్పడాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు జడ్.సుధాకర్, యస్.యల్.సుబ్బారావు, శానిటరీ ఇన్స్పెక్టర్లు ఏ.రామచంద్రరావు, డి.శ్రీనివాసరావు, వై.అనుపమ, కళాశాల ప్రిన్సిపాల్స్ బి.తిరుపతిరావు, యన్.సునీల్ కుమార్, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజకుమారి

నిబంధనలకు విరుద్ధంగా ఉన్న బ్యానర్లు, హోర్డింగ్‌లు తొలగించాలి : జెసి రాజకుమారి

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఉన్న బ్యానర్లను, హోర్డింగులను వెంటనే తొలగించాలని మంగళగిరి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ జి రాజకుమారి తెలిపారు. మంగళవారం ఆమె నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై, నిబంధనలు అమలు జరుపుతున్నారా లేదని విషయాలను తెలుసుకునేందుకు స్వయంగా ఆమె పరిశీలించారు. 9 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు ఈ మేరకు తగు సూచనలు చేశారు.

తాగునీటి సరఫరాకు రేపు అంతరాయం

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో ఈనెల 28న రక్షిత మంచినీటి సరఫరా ఉండదని మున్సిపల్ కమిషనర్ బి శేషన్న మంగళవారం తెలిపారు. ఉండవల్లి నుంచి నీటిని పంపింగ్ మెయిన్ లైన్, అలాగే వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నుంచి రిజర్వాయరుకు నీటిని సరఫరా చేసే పైపులైనులకు మరమ్మతులు చేపట్టినట్లు చెప్పారు. ప్రజలు గమనించి సహకరించాలని, తిరిగి 29న మంచినీటి సరఫరా పునరుద్ధరిస్తామని చెప్పారు.

ఇళ్ల వద్దనే రాజధాని రైతుల దీక్షలు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని రైతులు, రైతు కూలీలు, మహిళలు మంగళవారం ఇళ్ళ వద్ద దీక్షలు చేపట్టారు.ఎన్నికల నియమావళి, పోలీసుల సూచన మేరకు దీక్షా శిబిరాల వద్ద కాకుండా ఇళ్ళ వద్దనే దీక్షలు జరిపారు. తుళ్లూరు,మందడం,అనంతవరం, నెక్కల్లు తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి.రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలని చేస్తున్న దీక్షలు మంగళవారంతో 1561 వ రోజుకు చేరాయి. అమరావతి వెలుగు కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు వెలిగించి జై అమరావతి, మూడు రాజధానులు వద్దు..అమరావతే ముద్దు..అంటూ రైతులు నినదించారు.



తుళ్లూరులో ఇళ్ళ వద్ద దీక్షలు చేస్తున్న రైతులు, మహిళలు

ఎన్నికల నిబంధనలు బేఖాతరు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్



ఎం టి ఎం సీ పరిధిలోని కుంచనపల్లిలో ఎన్నికల కోడ్ నిబంధనలను గ్రామ సచివాలయ అధికారులు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న ప్రధాన పార్టీలైన తెలుగుదేశం, జనసేన, పార్టీ జెండాలను, తోరణాలను ఎన్నికల కోడ్ ఉల్లంఘన అంటూ తొలగించిన గ్రామ సచివాలయ అధికారులు గ్రామంలోని పాత 14వ వార్డు పరిధిలోని వీధులలో విద్యుత్ స్తంభాలకు, గ్రామంలోని రైతు భరోసా కేంద్రానికి వేసిన వైసీపీ రంగులను తొలగించడంలో నిర్లక్ష్యం వహించారు. సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలై నేటికీ 7 రోజులు కావస్తున్న గ్రామ సచివాలయ అధికారులు ఎన్నికల నిబంధనలను పూర్తిగా అమలు చేయడం లేదు. సిపిఎం, టిడిపి, జనసేన పార్టీల బెంచీలకు రంగులు తొలగించిన, వైసీపీ పార్టీ రంగులు విద్యుత్ స్తంభాలకు వేసిన చోట మాత్రం నిర్లక్ష్యం వహించుట వెనక ఆంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి అని పలువురు గ్రామస్తులు చర్చించు కుంటున్నారు.



మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

బిజెపిని, దాన్ని బలపరుస్తున్న పార్టీలను ఓడించండి

ప్రజాశక్తి-తాడేపల్లి:దేశంలో కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపిని దానికి మద్దతిస్తున్న రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలను ఓడించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం రాత్రి ప్రకాష్‌నగర్ సిఐటియు కార్యాలయంలో జరిగిన కార్మికుల విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని కోరారు. ఇటీవల రాష్ట్రంలో ఉవ్వెత్తున జరిగిన వివిధ కార్మిక వర్గ పోరాటాల్లో ప్రభుత్వ మెడలు వంచి అనేక హక్కులు సాధించుకోవడం జరిగిందని చెప్పారు. సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ మతతత్వ రాజకీయాలను వ్యతిరేకిస్తూ లౌకిక, ప్రజాతంత్ర, వామపక్ష శక్తులను గెలిపించాలని కోరారు. సమావేశంలో సిఐటియు నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ఫోర్టీ ఫైడ్ రైస్‌పై అవగాహన కల్పిస్తున్న ఎఫ్‌సిఐ సిబ్బంది

పోషక విలువలున్న ఫోర్టిఫైడ్ బియ్యాన్ని వినియోగించాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

అధిక పోషక విలువలు ఉన్న ఫోర్టీ ఫైడ్ రైస్‌ను అందరూ వినియోగించాలని ఎఫ్‌సిఐ తాడేపల్లి డిపో మేనేజర్లు వర్గీస్, ధనుంజయ్ అన్నారు. మంగళవారం తాడేపల్లి అంజిరెడ్డి కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు ఫోర్టీ ఫైడ్ రైస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ క్యూసి, రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరిలో రక్తహీనతను పోగొట్టే ఫోర్టీ ఫైడ్ రైస్‌ను సివిల్ సప్లయ్ ద్వారా ప్రజలకు సరఫరా చేస్తున్నామని అన్నారు. ఫోర్టీ ఫైడ్ రైస్‌పై అపోహలకు గురికావొద్దని అన్నారు. ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి 12 లాంటి విటమిన్లు కలపడం ద్వారా ఫోర్టీ ఫైడ్ బియ్యం వస్తాయని, వాటిని ప్రజలెవరూ అపోహ చెంది బియ్యంలో ప్లాస్టిక్ వచ్చిందని వాటిని తొలగించవద్దన్నారు. బియ్యాన్ని నీటితో కడిగినప్పుడు పైకి తేలి ఆడిన వాటిని పడవేయకూడదని వాటిలోనే పోషక విలువలు ఉంటాయని అన్నారు.



గోడౌన్‌లో తనిఖీలు చేస్తున్న అధికారులు

వేదసీడ్స్ గోడౌన్, నవత పార్సిల్స్‌లో వ్యవసాయాధికారుల తనిఖీ

ప్రజాశక్తి-గుంటూరు

వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయ తనిఖీ బృందాలు మంగళవారం గుంటూరులోని వేదసీడ్స్ గోడౌన్‌ను, నవత పార్సిల్ కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. గోడౌన్‌లో స్టాకు లేకపోవటంతో రికార్డులు తనిఖీ చేశారు. పార్శిల్ కార్యాలయాల్లో బిల్లులు లేకుండా విత్తనాలు రవాణా చేస్తే స్వాధీనం చేసుకొని, తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు. తనిఖీ బృందంలో వ్యవసాయ కమిషనర్ కార్యాలయ ఎడిఎ మద్దులేటి, సురేష్‌రెడ్డి, స్థానిక వ్యవసాయాధికారి బి.అంజిరెడ్డి, గుంటూరు రూరల్ వ్యవసాయాధికారి ఐ.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏ వరప్రసాద్ తదితరులు

ఉమ్మడి గుంటూరు జిల్లాలో సీటు కేటాయించాలి

ఒబిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎ.వరప్రసాద్

ప్రజాశక్తి మంగళగిరి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో యాదవులకు ప్రధాన రాజకీయ పార్టీలైన టిడిపి, వైసిపి, జనసేన, బిజెపి పార్టీలు ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కేటాయించకపోవడం దారుణమని ఓబిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఏ వరప్రసాద్ అన్నారు. మంగళవారం మంగళగిరి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుంటూరు ఉమ్మడి జిల్లాలో 11శాతం యాదవులకు ఓటింగ్ ఉందన్నారు. వారం రోజుల్లోపు ఏ పార్టీ అయినా కేటాయించకపోతే రానున్న ఎన్నికల్లో ఆ నాలుగు పార్టీలకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. యాదవులను అన్ని రాజకీయ పార్టీలు ఉపయోగించుకొని వదిలేస్తున్నారని విమర్శించారు. 50 వేల మందితో మంగళగిరిలో యాదవ శంఖారావం నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఏపీ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్ర శ్రీనివాసరావు, రాష్ట్ర న్యాయ సలహాదారులు తోట శివరాం ప్రసాద్, జిల్లా యాదవ మహాసభ నాయకులు కే పున్నారావు, డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమిని ఓడించాలి

ప్రజాశక్తి మంగళగిరి :రానున్న సార్వతక ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్రంలో టిడిపి కూటమిని ఘోరంగా ఓడించాలని మాదిగ కార్పొరేషన్ సాధన సమితి రాష్ట్ర కో కన్వీనర్, వైఎస్ఆర్సిపి ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు చెరుకూరి కిరణ్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు మంగళవారం మంగళగిరి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పై చంద్రబాబు దత్తపుత్రుడు మందా కృష్ణ వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. మందకృష్ణ ప్యాకేజీ స్టార్ అనడానికి ఆధారాలు ఉన్నాయని అన్నారు. ఎన్నికల అప్పుడే మందా కృష్ణకు మాదిగలు గుర్తుకు వస్తారని విమర్శించారు. గత ఎన్నికల సందర్భంగా టిడిపిని, బిజెపిని ఓడించమని చెప్పిన ఆయన నేడు వాళ్ళను గెలిపించమని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. దీన్నిబట్టి ప్యాకేజ్ స్టార్ అనడానికి నిదర్శనం అని అన్నారు. బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్ రద్దు చేస్తుందని చెప్పిన మందాకృష్ణ, నేడు అదే బిజెపికి ఓట్లు వేయాలని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ఎమ్మార్పీఎస్‌ను అడ్డం పెట్టుకొని మాదిగలను మందకృష్ణ గత 30 సంవత్సరాల నుండి మోసం చేస్తున్నారని విమర్శించారు. గతంలో ఏ ముఖ్య మంత్రి చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాదిగలకు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడానికి అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మందా కృష్ణకు చిత్తశుద్ధి లేదని విమర్శిం చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి పూర్తి మెజార్టీ ఉన్నప్పటికీ వర్గీకరణ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. సమావేశంలో విజయవాడ ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు బి శ్రీను, వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మేరీ కుమారి, యూత్ కార్యదర్శి జే మార్కు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు



లగడపాడులో ఆలయ పున:ప్రతిష్ట

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలం పరిధి లగడపాడులోని మద్దిరావమ్మ అమ్మవారి పున:ప్రతిష్ట మహోత్సవం మంగళవారం జరిగింది. ఆలయాన్ని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సందర్శించి ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయనవెంట వైసిపి నాయకులు నరేంద్ర, శివాజీ ఉన్నారు.



టిడిపి కార్యకర్తకు నివాళి

ప్రజాశక్తి - పెదకూరపాడు

టిడిపి జెండా మోస్తున్న ప్రతి కార్యకర్త కుటుంబానికీ అండగా ఉంటామని ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎ.రమేష్ అన్నారు. మండలంలోని పొడపాడులో సీనియర్ కార్యకర్త షేక్ బాబావలి మృతి చెందగా భౌతికకాయాన్ని మంగళవారం సందర్శించి నివాళులర్పించారు. నాయకులు బి.రామ్‌గోపాల్‌రావు, వి.అప్పారావు, బి.ఆంజనేయులు, ఎం.సత్యం, అజీముల్లా పాల్గొన్నారు.



సంతగుడిపాడులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం సంతగుడిపాడులో టిడిపి ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ' కార్యక్రమాన్ని సోమవారం రాత్రి నిర్వహించారు. ఎన్నికల్లో టిడిపి గెలిస్తే అమలు చేసే పథకాలపై స్థానికులకు వివరించారు. సూపర్ సిక్స్ పథకాలు కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి అందించారు. సార్వత్రిక ఎన్నికల్లో నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు ఓటేయాలని కోరారు. చంద్రబాబు సిఎం అయితేనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు బి.శేషమ్మ, ఎం.అంజనీకుమారి, వి.కిషోర్, ఎం.ఆదిబాబు, ఎన్.చిన్నా, టి.వెంకట్రావు, పి.బ్రహ్మయ్య పాల్గొన్నారు.

రంగు మార్చరేం..?



ప్రజాశక్తి - నకరికల్లు

మండల కేంద్రమైన నకరికల్లులోని అద్దంకి-నార్కెట్పల్లి రాష్ట్ర రహదారి 'వై' జంక్షన్లో ఏకలవ్య విగ్రహం వద్ద సిమెంట్ బెంచి ముసుగు వేయకపోవడం, కనీసం రంగు మార్చకపోవడంతో ఎన్నికల కోడ్ అమలుపై విమర్శలు వస్తున్నాయి. పక్కనే తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలున్నా అధికారులు ఉదాసీనతేమిటనేదానిపై ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి.



ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తున్న టిడిపి నాయకులు

టిడిపి నాయకులపై సిఐ దౌర్జన్యమని ఫిర్యాదు

ప్రజాశక్తి - మాచర్ల

టిడిపి నాయకులపై కక్ష్యసాధింపుగా వ్యవహరిస్తూ, దౌర్జన్యం చేస్తున్న కారంపూడి సిఐ చినమల్లయ్యపై విచారణ చేపట్టి తక్షణం చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో తహశీల్దార్‌కు టిడిపి నాయకులు మంగళవారం విన్నవించారు. సోమవారం సాయంత్రం సుమారు 7 గంటల ప్రాంతంలో టి తాగుతున్న చప్పిడి రాముపై సిఐ దౌర్జన్యం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తన కుమారుడు మాస్ కాపీయింగ్ చేశాడని ఎగతాళి చేస్తున్నారని, కారంపూడి సిఐ చినమల్లయ్య తన నోటికి వచ్చిన బూతులు అన్ని వాడినట్లు చెప్పారు. కుటుంబ సభ్యులను కూడ తిట్టినట్లు ఫిర్యాదులో వివరించారు. తుపాకి తీసి అక్కడున్నవ వారిని భయభ్రాంతులకు గురి చేశారన్నారు. చప్పిడి రామును పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లి అసభ్యంగా తిట్టి, కొట్టారని, బలవంతంగా స్టేట్‌మెంట్ వ్రాయించుకున్నారని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వై.మల్లికార్జునరావు, తెలుగుయువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.శివారెడ్డి, చప్పిడి రాము, వి.నాయక్, జనసేన నాయకులు బి.రామాంజనేయులు, కె.లాల్‌క్రిష్ణ, టి.కొండలు ఉన్నారు.



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

నేనే లోకల్.. నన్నోడించలేరు

ముస్లిముల ఆత్మీయ సమావేశంలో మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

తాను 12 ఏళ్లుగా సత్తెనపల్లిలోనే ఉంటున్నాని, తాను లోకేలేనని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. కన్నా లక్ష్మీనారాయణ, లావు శ్రీకృష్ణ దేవరయాలు నాన్ లోకల్ అని ఎద్దేవ చేశారు. గుండెపై జగన్మోహనరెడ్డి, గుండెల్లో రాజశేఖర్‌రెడ్డి ఉన్నంత కాలం తనను ఎవరూ ఓడించలేరన్నారు. ముస్లిముల ఆత్మీయ సమావేశం స్థానిక వైసిపి కార్యాలయంలో మంగళవారం నిర్వహించగా మంత్రి మాట్లాడుతూ ముస్లిముల అభ్యున్నతి వైసిపితోనే సాధ్యమని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గత 50 ఏళ్లుగా స్థానిక ఇరిగేషన్ కార్యాలయ ప్రాంతంలో ఒక రేకుల షెడ్డులో ముస్లిములు ప్రార్ధనలు నిర్వహిస్తుంటే రూ.9.60 కోట్ల విలువైన స్థలాన్ని సిఎంతో మాట్లాడి ఇప్పించామని అన్నారు. నకరికల్లు మండలం గుండ్లపల్లిలో రూ.50 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మించామన్నారు. వీటితోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను ముస్లిములకు అమలు చేశామని, వారి చెంతకు సంక్షేమాన్ని చేర్చామని చెప్పారు. ఈ పథకాలు కొనసాగడానికి వైసిపి మళ్లీ గెలిపించాలని కోరారు.



రైతులకు మ్యాప్ ద్వారా అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ విద్యార్థినులు

పంటల మార్పిడితో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పంటల మార్పిడి విధానంపై నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం వి.రెడ్డిపాలెంలో రైతులకు బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు మంగళవారం అవగాహన కల్పించారు. విలేజ్ మ్యాప్ ద్వారా రైతులకు పంటల సాగు విధానంపై వివరించారు. రైతులు పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను చెప్పారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు వచ్చే పంటలు సాగు చేరుకోవాలన్నారు. రైతులు సాగు చేస్తున్న పైర్లకు వచ్చే చీడపీడల నివారణకు వాడవలసిన మందులు గురించి వివరించారు. రసాయనిక ఎరువులు కంటే సేంద్రీయ ఎరువులు ఎక్కువగా వాడాల సూచించారు. ఒక పంటను ఎక్కువ సార్లు సాగు చేయకుండా పంటల మార్పిడి పద్ధతి అవలంభిస్తే భూసారం పెరిగి పంటల దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. రైతులు సాగు చేస్తున్న పంటలకు ప్రభుత్వం కల్పిస్తున్న కనీస మద్దతు ధర గురించి వివరించారు.



ప్రచారంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు

ఇళ్లకొచ్చి రూ.4 వేల పింఛనిస్తాం

ప్రజాశక్తి - మాచర్ల

టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి రాగనే లబ్ధిదారులకు రూ.4వేలు పెన్షన్ వారి ఇళ్లకు ప్రభుత్వం పంపుతుందని టిడిపి పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు అన్నారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని స్థానిక 3వ వార్డులో మంగళవారం చేపట్టారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను అందజేసి తమ కూటమి ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిని గెలిపించాలని కోరారు. అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందన్నారు. డ్రగ్స్, గంజాయి లాంటివి ఉండవని, రాష్ట్రం అభివృద్ధి బాట పడుతుందని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజలు ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వై.మల్లికార్జునరావు, వై.కేశవరెడ్డి, కె.శివ, విద్యాధరణి మురళి, మంజుల ఆంజి, వీరు, జనసేన, బిజెపి నాయకులు ఎన్.ప్రసాదు, క్రాంతి కుమార్, లాలాగౌడ, యు.పిచ్చయ్య, మస్తాన్‌వలి, జి.మల్లికార్జున, అలేఖ్య, నారాయణరెడ్డి, దుర్గారావు, ఎం.రమేష్ పాల్గొన్నారు.

కనిపించని గుట్టలు.. తరచూ ప్రమాదాలు..

ప్రజాశక్తి - నాదెండ్ల

కనిపించని విధంగా వదిలేసిన తారు గడ్డలు వాహనదార్లను ప్రమాదాలకు గురిచేస్తున్నాయి. గుంటూరు - కర్నూలు జాతీయ రహదారిపై ఏడాది కిందట మరమ్మతులు చేశారు. గుంతలు పూడ్చడానికి చేపట్టిన పనుల్లో భాగంగా కొంత భాగాన్ని తవ్వి రోడ్డు పక్కన గుట్టలుగా వేశారు. తారు, కంకరు కలిసిన ఆ మట్టి క్రమంగా గడ్డకట్టుకుపోయి తొలగించలేని విధంగా తయారైంది. రోడ్డు పక్కన మార్జిన్లో సాతులూరు నుండి నుదరుపాడు రైల్వే స్టేషన్ వరకూ 13 కిలోమీటర్ల పరిధిలో 10 వరకూ గుట్టలు ఉన్నాయి. ఎదురుగా వాహనాలు వచ్చేటప్పుడు సైడ్ ఇచ్చే క్రమంలో కొన్ని వాహనాలు వేగంగా ఈ గుట్టపై ఎక్కి ఒక్కసారి కుదుపులకు గురవుతుండగా ద్విచక్ర వాహనదార్లయితే ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికే పలువురు గాయాలైన ఘటనలూ ఉన్నాయి. ఏడాదిగా ఈ సమస్య ఎదుర్కొంటున్నామని, మరిన్ని తీవ్ర



ప్రమాదాలు వాటిల్లకముందే వాటిని తొలగించాలని వాహనదార్లు కోరుతున్నారు.

రిటర్నింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష



మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అవసరమైన అన్ని ప్రక్రియలను రిటర్నింగ్ అధికారులు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలపై రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సెక్టార్ అధికారులతో కలిసి మరోసారి రిటర్నింగ్ అధికారులు పరిశీలించాలని, పోలింగ్ రోజు వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ అధికారులకు శిక్షణ, ఈవీఎంల ర్యాండమైజేషన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఈవీఎంల తరలింపు, స్ట్రాంగ్‌రూంల ఏర్పాటు, కమిషనింగ్, పోలింగ్ అధికారులకు డిస్ట్రిబ్యూషన్‌కు సంబంధించి పూర్తిస్థాయి ఏర్పాట్లతో పాటు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలన్నారు. ఈవీఎంలకు సంబంధించిన విషయంలో రిటర్నింగ్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి ప్రతి విషయాన్ని స్వయంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ అధికారులకు, అత్యవసర సర్వీసుల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ అవసరమైన ఏర్పాట్లు, సిబ్బందిని నియమించుకోవాలన్నారు. ఈవీఎం బ్యాలెట్, ఇతర స్టాట్యూటరీ, నాన్ సాట్యూటరీ పత్రాల ప్రింటింగ్ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారికి, ఎన్నికల సంఘానికి ప్రతిరోజు అందించే నివేదికలు రిటర్నింగ్ అధికారుల స్వయంగా పరిశీలించిన తరువాతే అందించాలన్నారు. సమావేశంలో మంగళగిరి ఆర్ఒ, జేసీ జి.రాజకుమారి, గుంటూరు తూర్పు నియోజవర్గ ఆర్ఒ, నగర కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి ఆర్ఒ, సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, డిఆర్ఒ పెద్దిరోజా, ఇతర నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.



అనంతవరంలో మాట్లాడుతున్న తెనాలి శ్రావణ్ కుమార్

రాజధాని ఎక్కడో సుచరితను అడగండి

తాడికొండ అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్

ప్రజాశక్తి - తుళ్లూరు

రాష్ట్ర రాజధాని ఎక్కడో చెప్పాలని వైసిపి అభ్యర్థి మేకతోటి సుచరితను అడగమని కూటమి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ ప్రజలను కోరారు. వైసిపి మళ్ళీ అధికారం లోకి వస్తే విశాఖ రాజధానని జగన్ మోహన్ రెడ్డి చెబుతున్నందున సుచరితను ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్తిపాడులో పోటీ చేయక పోవడానికి కారణమేమిటో సుచరితను అడగాలన్నారు. మంగళవారం మండలంలోని అనంతవరంలో శ్రావణ్ కుమార్ పర్యటించారు. వైసిపి నాయకులు రాజధాని అమరావతిని నిర్వీర్యం చేసి చిట్టడవిలా మార్చారని,మళ్ళీ అధికారంలోకి వస్తే కారడవిలా తయారు చేస్తారని మండిపడ్డారు.రాజధానిలో రైతులు,కూలీలు,భవన నిర్మాణ కార్మికులతో పాటు అన్ని వర్గాల ప్రజలను వైసిపి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు.రాజధాని ప్రాంతం లో టిడిపి హయాంలో జరిగిన అభివద్ధిని,వైసిపి పాలనలో జరిగిన మోసాలని సమీక్షించు కోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.రాజధాని ని సంరక్షించు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.తనను గెలిపించాలని అభ్యర్థించారు.

అభ్యర్థుల ప్రచారానికి అనుమతులు తప్పనిసరి



మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు ర్యాలీలు, ఇంటింటి ప్రచారాలు చేయాలంటే తప్పనిసరిగా 48 గంటల ముందే దరఖాస్తు చేసి, అనుమతి పొందాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో, పశ్చిమ నియోజకవర్గ ఆర్ఓ, అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మితో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభ్యర్థుల ప్రచార అనుమతుల కోసం జిఎంసి ప్రధాన కార్యాలయంలో తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలకు వేర్వేరుగా సింగిల్ విండో కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు, లౌడ్ స్పీకర్ల వినియోగం, బోర్డులు, బ్యానర్లు, తాత్కాలిక పార్టీ కార్యాలయాల ప్రారంభం తదితర అంశాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారి నుండి అనుమతి పొందాలన్నారు. అలాగే అభ్యర్థులు ప్రచురించే కరపత్రాలను ముందుగా జిల్లా ఎన్నికల అధికారి అనుమతితో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటి సర్టిఫై చేసిన తర్వాత మాత్రమే పంపిణీ చేసుకోవాలన్నారు. నగరంలోని ప్రైవేట్ హోర్డింగ్స్, బోర్డులను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సమాన ప్రాతిపదికగా కేటాయించడానికి సిటీ ప్లానర్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, తదుపరి జిల్లా ఎన్నికల అధికారి అనుమతి మేరకు కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన రాజకీయ పార్టీలకు కేటాయింపులు చేస్తామని తెలిపారు.సమావేశంలో ఏఆర్ఓలు ప్రదీప్‌కుమార్, వెంకటలక్ష్మి, సునీల్, మేనేజర్ప్రసాద్, సూపరిండెంట్ పద్మ, వైసిపి నుండి నుండి డి.జానిబాబు, టిడిపి నుండి ఓంకార్, బిఎస్పి నుండి సిహెచ్.వాసు, ఆప్ నుండి డాక్టర్ టి.సేవాకుమార్, కాంగ్రెస్ నుండి జాని భాష, సిపిఎం నుండి ఖాసింషహీద్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరిలో పోటీ చేస్తున్న టిడిపి అభ్యర్థి నారా లోకేష్‌ను గెలిపించాలని తాడేపల్లి పట్టణం మెయిన్ బజార్, 4, 5 వార్డుల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. తాము అధికారంలోకి వస్తే అమలు చేయబోయే పథకాలను వివరించారు. పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

రావి వెంకటరమణతోనే మేము

పొన్నూరు నియోజకవర్గ వైసిపి నాయకులు



ప్రజాశక్తి పొన్నూరు

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి కట్టుబడి పనిచేసిన పొన్నూరు నియోజకవర్గం మాజీ సమన్వయకర్త రావి వెంకటరమణకు సర్వేల ఆధారంగా తిరిగి ఆయనను పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించబోతున్నారన్న సమయంలో సామాజిక సమీకరణాల పేరిట వేరొక వ్యక్తిని పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థిగా పంపడంతో రావికి జరిగిన అన్యాయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక వైఎస్ఆర్సిపి నాయకుడు తజ్మూల్ బేగ్ ఇంటి వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైయస్సార్సిపి నాయకులు మాట్లాడుతూ వైయస్సార్సిపి పార్టీ ఆవిర్భావం నుండి రావి వెంకటరమణ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్తగా, గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా, కృష్ణా గుంటూరు జిల్లాల కోఆర్డినేటర్ గా పనిచేయడంతో పాటు పొన్నూరు నియోజకవర్గంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి పిలుపును జయప్రదం చేయటంలో కీలకపాత్ర వహించాడన్నారు. 2014లో పొన్నూరు అభ్యర్థిగా ఓడిపోయినప్పటికీ నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని ఉన్నాడన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో సామాజిక సమీకరణాల పేరిట వేరొక వ్యక్తికి ప్రకటించినప్పటికీ అతని గెలుపుకు రావి వెంకటరమణ నాయకత్వంలో కృషి చేశామన్నారు. వైసిపి అభ్యర్థి గెలుపునకు కృషి చేసినప్పటికీ గెలిచిన అభ్యర్థి తిరిగి అదే పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడంతో పాత కథ తిరిగి మొదలైంది అన్నారు.

తిరిగి 2024 ఎన్నికల సమీపిస్తుందటతో గత రెండేళ్లుగా వస్తున్న సర్వేల ప్రకారం తిరిగి రావి వెంకటరమణ కు సీటు ఇస్తే గెలుపు ఖాయమని సర్వేలు బహిర్గతం చేయగా, పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థి గా రావి వెంకటరమణకు సీటు కేటాయింపు జరుగుతుందని ఆశతో ఉన్న నాయకులు కార్యకర్తలకు నిరాశ మిగిలిందన్నారు. దీంతో సోమవారం రావి వెంకటరమణ పొన్నూరు కు రావడం జరిగిందని వారు పేర్కొన్నారు. తమ నాయకుడు రావి వెంకటరమణ ఏ నిర్ణయం తీసుకున్నా తామంతా కట్టుబడి పని చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో తజ్మూల్ బేగ్, షేక్ సుల్తాన్ ,గేరా సుబ్బయ్య, విజయబాబు, షేక్ వాహిదుల్లా , శివరామకష్ణ ,కటికల చంద్రకుమార్, మురళీకష్ణ సిహెచ్ శ్రీనివాసాచారి ,అక్కి బుల్లయ్య, టి గోవర్ధన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ధూళిపాళ్ల నరేంద్ర

కూరగాయల మార్కెట్ అభివృద్ధికి కృషి

పొన్నూరు అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర

ప్రజాశక్తి పొన్నూరు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కిరాతకమైన పాలన రాజ్యమేలుతుందని, దౌర్జన్యాలు, దాడులు రోజురోజుకి మితిమీరి పోతున్నాయని మాజీ ఎమ్మెల్యే, సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. మంగళవారం పట్నంలోని స్థానిక జండా చెట్టు వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 4, 5, 20, 21 వార్డుల్లో ముస్లింల ఆత్మీయ సమ్మేళనం ముస్లిం మైనార్టీ నాయకుడు న్యాయవాది షేక్ బాజీ సాహెబ్ అధ్యక్షత నిర్వహించారు. నరేంద్ర కుమార్ మాట్లాడుతూ పట్నంలో కొంతమంది యువత గంజాయి, మద్యం బానిసలుగా మారి తమ జీవితాలను చిందర వందర చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ రూపొందించిన బాబు సూపర్ సిక్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రానున్న కాలంలో మున్సిపల్ కూరగాయల మార్కెట్ అభివద్ధికి కృషి చేస్తానని నరేంద్ర కుమార్ భరోసా ఇచ్చారు. అనంతరం నరేంద్ర కుమార్ ను స్థానిక ముస్లిం నేతలు ముస్లింల సాంప్రదాయం తో ఘనంగా సన్మానించారు. ఈ సభలో టిడిపి నాయకులు అహ్మద్ ఖాన్, ఫైరోజు ఖాన్, న్యాయవాది షేక్ కరిముల్లా ,షేక్ మొహిన్, జనసేన అధ్యక్షుడు షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

అన్ని శాఖలు అవినీతిమయం.. రోడ్లు అధ్వానం..

తెనాలి అభ్యర్థి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి తెనాలి

వైసిపి ఐదేళ్ల పాలనలో అన్ని శాఖలు అవినీతి ఊబిలో కూరుకు పోయాయని, ఎక్కడ చూసినా రోడ్లు అధ్వానంగా ఉన్నాయని టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ అన్నారు. స్థానిక బోస్ రోడ్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులతో ఆయన సమావేశం అయ్యారు. ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు డ్రైవర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలు మనోహర్ దృష్టికి తెచ్చారు. వాటిపై స్పందించిన మనోహర్ కొద్ది రోజుల్లో ప్రభుత్వం మారుతుందని అన్ని వర్గాల సమస్యలకు చక్కటి పరిష్కారం లభిస్తుందన్నారు. చిన్న చిన్న సమస్యలు కూడా వైసిపి ప్రభుత్వం పరిష్కరించలేక పోయి ందని, కనీసం రోడ్లు కూడా వేయలేక పోయిందన్నారు. ఎవరైనా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వారిపై దాడులు, కేసులు పెట్టి బెదిరింపు లకు పాల్పడు తున్నాం న్నారు. ఏ శాఖ చూసినా అవి నీతిమయమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తెనాలి మంగళగిరి, తెనాలి గుంటూరు, నాలుగు లైన్లు రోడ్ల రహదారిని హైవే వరకు నిర్మాణం చేస్తామన్నారు. కార్యక్రమంలో గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి, సూరపనేని నాగేశ్వరరావు, ఆటో యూనియన్ సంఘ నాయకులు ,డ్రైవర్లు పాల్గొన్నారు.



మనోహర్‌తో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, వర్కర్లు

కొల్లిపరలో నాదెండ్ల మనోహరం ప్రచారం

ప్రజాశక్తి - కొల్లిపర :తెనాలి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌కు ఓటు వేసి గెలిపించాలని నాదెండ్ల మనోహర్ సతీమణి నాదెండ్ల మనోహరం మంగళవారం కొల్లిపర మండలం అత్తోట గ్రామంలో పర్యటించారు. మనోహర్ స్పీకర్‌గా పని చేసినప్పుడు కొలిపర మండలంలో చేసిన అభివృద్ధి పనులను ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఎర్రు వెంకయ్య నాయుడు, భీమవరం వేణుగోపాల్ రెడ్డి, భీమవరం కిషోర్ రెడ్డి , తెలుగుదేశం నాయకులు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కొల్లిపర మండలం అత్తోట గ్రామంలో ప్రచార నిర్వహిస్తున్న నాదెండ్ల మనోహరం

జాతీయస్థాయి ఉషు పోటీలకు గుంటూరు విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు

జమ్ములోని జమ్మూ యూనివర్సిటీలో ఈనెల 26 నుండి 31వ తేదీ వరకూ నిర్వహిస్తున్న 23వ ఉషూ సబ్ జూనియర్ నేషనల్ పోటీలకు గుంటూరు విద్యార్థులు ఎంపికయ్యారు. సయ్యద్ అంజుంజు వేరియా, కె.నైనికా సార్థియన్, లక్ష్మీగణపతి, హర్షప్రకేష్, కోచ్ యం.కిరణ్‌కుమార్, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి 30 మంది పాల్గొంటున్నారని ఎపి ఉషు అసోసియేషన్ సెక్రెటరీ బి.నరసింహారావు తెలిపారు. ఎంపికైన విద్ధాలకు నరసింహారావు, గుంటూరు ప్రెసిడెంట్ బాజీ, వీరయ్య, చీఫ్ కోచ్ సాయిమోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో అసోసియేషన్ సెక్రెటరీ, తదితరులు




విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల సెక్రెటరీ తదితరులు

ఆర్‌విఆర్ విద్యార్థులకు హ్యాకథాన్‌లో అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్‌తో అన్ని రంగాల్లో విప్లవాత్మమార్పులు వస్తున్న తరుణంలో ఏఐ టెక్నాలజీతో అంధత్వ సమస్య పరిష్కారానికి సరికొత్త మార్గం చూపడంలో తమ కళాశాల విద్యార్థులు కనబరిచిన ప్రతిభకు జాతీయ స్థాయి అవార్డు అందుకున్నారని ఆర్‌విఆర్ అండ్ జె.సి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తెలిపారు.ఇటీవల చిత్తూరులోని ఐఐఐటి-శ్రీ సిటీలో నిర్వహించిన నేషనల్ లెవెల్ హ్యాకథాన్ ప్రొటోటైప్ కాంపిటేషన్‌లో ఆర్‌విఆర్ కళాశాల ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషెన్ లెర్నింగ్ విభాగం, మొదటి సంవత్సరం విద్యార్థులు జిఎన్‌వి నీహార్‌చౌదరి, జోసెఫ్‌ప్రేమ్ ' నేత్ర దర్శన్ ' అనే పేరుతో జరిపిన ప్రొటోటైప్ ప్రదర్శనకు ప్రథమ బహుమతిని సాధించి, రూ.25 వేల నగదు పురస్కారం కూడా అందుకున్నారన్నారు.ఈ సందర్భంగా మంగళవారం కళాశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకష్ణ ఆయా విద్యార్థులను అభినందించారు. జి-20 చెరువే లక్ష్యంగా దేశంలోని వివిధ కళాశాలల్లో నిత్యం పరిశోధనలు జరుగుతున్న తరుణంలో, జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు కనబరిచిన ప్రతిభకు అవార్డు లభించడం ఆనందదాయకమని రాయపాటి గోపాల కష్ణ, కళాశాల ట్రెజరర్ కె.కృష్ణప్రసాద్ అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ అంధత్వ సమస్య పరిష్కరించటానికి గతంలో వచ్చిన వివిధ పరికరాలకు భిన్నంగా తమ కళాశాల విద్యార్థులు తయారు చేసిన పరికరం కళ్లజోడుకు అమర్చిన మైక్రో కెమెరాలు ముందున్న ప్రతికదలికలను, వస్తువులను, వాటి స్థితిగతులను గుర్తించి, బోన్ కండెక్షన్ టెక్నాలజీతో శబ్ద తరంగాల ద్వారా నేరుగా మెదడుకు సమాచారాన్ని చేరవేయడటమే కాకుండా, ముందున్న డాక్యుమెంట్లను కూడా చదివి అవసరమైన భాషలోకి అనువదించి అనువదించేలా రూపొందించారన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో కాలేజి డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, కళాశాల విభాగాధిపతి డాక్టర్ జి.రామమోహన్ బాబు పాల్గొన్నారు.



కళాశాల విద్యార్థులతో చిత్రం యూనిట్

వివిఐటిలో భరతనాట్యం చిత్రం యూనిట్ సందడి

ప్రజాశక్తి తెనాలి

వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నంబూరులో మంగళవారం భరతనాట్యం చిత్రం యూనిట్ సందడి చేసింది. ఏప్రిల్ 5న చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ప్రచార నిమిత్తం బృందం కళాశాలకు వచ్చింది. యువనటీ నటులు సూర్యతేజ ఏలే, మీనాక్షి గోస్వామి హీరో హీరోయిన్లుగా, కెవిఆర్ మహేంద్ర దర్శకత్వంలో రూపొందుతున్న హాస్యకథా చిత్రం భరతనాట్యం విడుదలకు సిద్ధమైంది. చిత్ర బృంద సభ్యులు చిత్ర ప్రచారంలో భాగంగా కళాశాల ను సందర్శించారు. హీరో సూర్య తేజ మాట్లాడుతూ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని, ఆసక్తికర కథనంతో హాస్యభరిత సంభాషణలతో చిత్రాన్ని రూపొందించారని తెలిపారు. డైరెక్టర్ మహేంద్ర మాట్లాడుతూ చిత్రం విభిన్నమైన కథతో రూపొందించామని, ఈ చిత్రాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం చిత్ర బృందం విద్యార్థులతో కలిసి నత్యాలు, సెల్ఫీలతో సందడి చేసింది. కార్యక్రమంలో వివిఐటి ప్రిన్సిపాల్ డాక్టర్ వై మల్లికార్జున రెడ్డి, హీరోయిన్ మీనాక్షి, చిత్ర నటీనటులు పాల్గొన్నారు.

న్యాక్ గ్రేడ్ వస్తే అతి పెద్ద విశ్వవిద్యాలయంగా వర్సిటీ

అన్ని విభాగాలు యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి : విసి పి.రాజశేఖర్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి ఏప్రిల్ చివరి వారంలోగా నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేటెడ్ కౌన్సిల్ (న్యాక్) పీర్ కమిటీ పర్యటన జరగనుందని వీసి ప్రొఫెసర్ పి. రాజశేఖర్ వెల్లడించారు. మంగళవారం డైక్‌మెన్ ఆడిటోరియంలో అధికారులు, అధ్యాపకులు, ఉద్యోగులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. సమావేశంలో వీసి మాట్లాడుతూ గడచిన రెండేళ్ల పైగా న్యాక్ పనులను వర్సిటీ చేపట్టిందన్నారు. అప్పటి నుంచి విడతల వారీగా ఆయా పనులను పూర్తి చేసుకుంటూ వస్తుందని, ఇప్పటివరకు విశ్వవిద్యాలయం 80 శాతం పనులను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన 20 శాతం పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. ఈ క్రమంలో విభాగాధిపతులు, ఇంజినీరింగ్ సిబ్బంది వారికున్న పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్సిటీ ఇప్పటికే సెల్ఫ్ స్టడీ రిపోర్టు (ఎస్ఎస్ఆర్) పంపిందని పేర్కొన్నారు. ఈ దఫా న్యాక్ కమిటీ డ్యూయల్



మాట్లాడుతున్న విసి

మోడ్‌లో రానున్నదని, దూరవిద్య కేంద్రం ప్రత్యేక విజిట్ జరగనుందన్నారు. సెల్ఫ్ స్టడీ రిపోర్ట్‌కు 700 మార్కులకు దరఖాస్తు చేసుకున్నామని, న్యాక్ కమిటీ వర్సిటీకి వచ్చి 300 మార్కులకు పరిశీలన చేయనుందని పేర్కొన్నారు. వర్సిటీ విభాగాధిపతులు బాగా పనిచేస్తున్నారని, తద్వారా వర్సిటీ ఉత్తమ ర్యాంకు సాధించేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. పీర్ కమిటీ పర్యటనలో 7 కేటగిరీలుగా పరిశీలన చేయనుందన్నారు. కోర్సులు, సిలబస్, టీచింగ్, లెర్నింగ్ ప్రాసెస్, దూర విద్యా కేంద్రం, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ , ఇన్నోవేషన్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ల్యాబ్స్, స్టూడెంట్ సపోర్ట్ సర్వీసెస్, గవర్నమెంట్ విధివిధానాల అమలు, నాయకత్వ లక్షణాలు, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ అమలు, బెస్ట్ ప్రాక్టీసెస్ వంటి అంశాలను ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా పరిశీలిస్తారని తెలిపారు. ఇప్పటి వరకు ఐక్యు ఏసి విభాగం న్యాక్ పర్యటన ఉన్న సమయంలోనే పనిచేస్తుందని ఇకపై రెగ్యులర్ విభాగాల మాదిరిగానే పనిచేయాలని ఆదేశించారు. విశ్వవిద్యాలయంకు నాక్‌లో మంచి గ్రేడ్ వస్తే రాష్ట్రంలో రెండవ అతిపెద్ద విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందుతుందని పేర్కొన్నారు. సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ, న్యాక్ కోఆర్డినేటర్ ఆచార్య సంధ్యాకోలే, అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ గోపికష్ణ, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య స్వరూపారాణి, ఆచార్య ప్రమీల రాణి , ఆచార్య శ్రీనివాసరెడ్డి, ఆచార్య సిద్దయ్య, ఆచార్య గంగాధర్ రావు, ఆచార్య జాన్సన్, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ బట్టు నాగరాజు, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, కోఆర్డినేటర్లు, డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



నేడు, రేపు హిందూ ఫార్మసీలో స్పోర్ట్స్‌మీట్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసి కళాశాలలో ఈనెల 27, 28తేదీలలో స్పర్ధా యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి.నాగభూషణం తెలిపారు. మంగళవారం కళాశాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ మొదటిరోజు ప్రారంభోత్సవానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజి. పార్థసారధి, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్ మెంట్ ఆఫీసర్ జి.వెంకటేశ్వరరావు హాజరవుతున్నట్లు తెలియజేశారు. ఈ ఆటల పోటీలకు గుంటూరు, కష్ణ, ప్రకాశం, బాపట్ల తదితర జిల్లాల్లోని 25 ఫార్మసీ కలాశాలల నుండి సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొంటారని, పోటీల్లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్స్, మెడల్స్, నగదు బహుమతులు ఉంటాయన్నారు. ముగింపు కార్యక్రమానికి



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న జూపూడి రంగరాజు తదితరులు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ విలియం కారీ హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్‌మీట్ బ్రోచర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కొండా రవి కుమార్, ఫార్మా-డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

జెవివి ఆధ్వర్యంలో యువశాస్త్రవేత్తకు సత్కారం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పట్టణంలోని ఆర్వీఎస్ సివిఎస్ హైస్కూల్ ఎదురు ఉన్న మెహర్ బాబా మందిరంలో మంగళవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో యువ శాస్త్రవేత్త డాక్టర్ షేక్ అల్లాబక్షికి అభినందన కార్యక్రమం జరిగింది. సివిల్ ఇంజనిరింగ్‌లో ఎంటెక్ చేసి ఎన్విరాన్‌మెంట్ ఇంజినీరింగ్‌లో పిహెచ్‌డీ చేసి, అమెరికాలోని ప్రభుత్వ రంగ సంస్థలో ఎన్విరాన్మెంట్ శాస్త్రవేత్తగా వ్యవసాయ అభివృద్ధి పరిశోధన శాఖలో బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా జెవివి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు ఏవి శివయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు పట్టాభి రామారావు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ యుఎస్‌లోని కేనాటిక్ కట్ అగ్రికల్చరల్ పరిశోధనా కేంద్రలో శాస్త్రవేత్తగా మరిన్ని విజయాలు సాధించాలని అల్లాబక్షిని కొనియాడారు. నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నత పదవి చేపట్టడంపై అభినందనలు తెలిపారు. అలాగే తల్లిదండ్రులు సలీం దంపతులను కొనియాడారు. అనంతరం యువ శాస్త్రవేత్తను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిలాని, సనా, వంశీ కృష్ణ, ఉమర్, రోటర్డ్ ప్రిన్సిపాల్ దివి రామ బ్రహ్మం, రోటైర్డ్ తహసీల్దార్ సత్యనారాయణ, రిటైర్డ్ అధ్యాపకులు బుదాటి కోటయ్య, జెవివి కన్వీనర్ ఆరోన్, సిద్ధాంతి కరిముల్లా, సింగర్ రాజకుమార్, కాంచర్ల కొటేశ్వరావు, జెవివి సీనియర్ సభ్యులు డాక్టర్ చుక్కా విన్సెంట్ పాల్, డాక్టర్ పి.వి, సుబ్బారావు, చిన మస్తాన్ , జెవివి పల్నాడు జిల్లా అధ్యక్షులు దార్ల బుజ్జిబాబు, తదితరులు పాల్గొన్నారు.



